# పతనమైన ప్రకృతి

"రంగీ .... ఓసే... రంగీ ...అప్పుడా లొద్దానే...అరిసీ సిగ్గు బండ కరసిపోనూ... హి...హి...హి..." వెంకడి నవ్వుకు నాంచారమ్మ వులిక్కి పడింది. పాలన్నీ నేల పాలయ్యాయి, వెంకటి కేసి దీనంగా చూసింది. వాడు మోట బావి అంచున బోర్లా పడుకొని నీటిలోకి చూస్తున్నాడు. "యీ మధ్య మరీ ఎక్కువైంది"-కొడుకు ఖర్మకు నొసలు బాదుకుంటూ ఖాళీ పాత్ర తీసుకొని యింట్లోకి నడచింది నాంచారమ్మ.

— పదేండ్ల క్రితం —

ఉన్న వొక్కతమ్ముడూ 'పెద్ద మ్మోరి పుణ్యమా'ని నేల రాలిపోతే. దినానికి పోయి దిక్కులేని మేన కోడలు, రంగిని వెంట బెట్టు కొచ్చింది. అప్పటికి రంగికి ఎనిమి దేండ్లుండొచ్చు. పలుకరించటానికి వచ్చే అమ్మలక్కలు రంగిని చూసి "కోడ లొచ్చిందిగా, నీ కష్టాలు తప్పుతాయిలే" అంటుంటే నాంచారమ్మ సగర్వంగా శ్వాసించేది.

నాంచారమ్మ భర్త పక్షవాతంతో కుక్కిలో పడ్డాడు. విధిగా నౌకరు కాపెట్టుకోవలసిన దీనస్థితి. అందుకే వెంకడ్ని చదివించాలని అనుకొన్నా మొగదిక్కు లేక వాణ్ణి పాలేరు తనముంచింది. వాడి తెచ్చే పది బస్తాలకు తోడు వేరే సంపాదన లేక పోయినా సంసారం మప్పింతగానే యీడ్చుకొచ్చింది యిప్పుడు రంగి రావటంతో ఖర్చుతోపాటు సంపాదనా పెరిగింది. యిన్నాళ్ళ మాదిరి తాను యింటి దగ్గరుండకుండ రంగికి యిల్లప్పజెప్పి తను కూలికి. కోతకూ వెళ్ళేది. యింటి పనంతా రంగి చూసేది. అప్పుడప్పుడు రంగికి కూలికి పోవాలని పించినా. నాంచారమ్మ ఒప్పుకోక పోయేది. అయినా 'వద్దు' అని ముఖంమీద చెప్పలేక— "నాకేం తెలుసు నీ మొగిడిట్టం" అనేది నవ్వుతూ. రంగికి వళ్ళు మండకొచ్చేది. "అఁ మొద్దు బావకి — కిట్టాలూ, కట్టాలూ. తెలుసాయేం?" అనేది అసహ్యంగా. వెంకడ్ని 'మొద్దు బావ' అనటం నాంచారమ్మకు కష్టంగా వుండేది అయినా పడుచు తనంలో పైపైకి అలానే అంటారులే, అనుకొని తన్నుతాను సరిపెట్టుకొనేది.

రచన:

జాతశ్రీ

ఏది ఏమైనా, రంగినీడ యింటికొచ్చి న్నాటనుండి నాంచారమ్మకు ఓ బెడద మాత్రం తప్పింది. కోడలొచ్చినట్లే భావిం చింది. పది మందితోనూ భాషించేది. రంగికి మూడు ముళ్ళు వెయ్యాట కోసం నిల్చింది— కాలం రాలేదు.

అత్తతో ఎలావున్నా వెంకడు బావను చూస్తే మాత్రం రంగి పేనులా మారేది. "బావా, బావా, అని విసిగించటం, వెంక డేదన్నా అంటే ఏడుస్తూ నాంచారమ్మతో పిర్యాదు చేయటం, వాళ్ళ తగువులు తీర్చ లేక నాంచారమ్మ నవ్వుకుంటుంటే రంగికి వుడుకు మోత్తనం ముంచుకొచ్చి" బొగ్గు బావా....నల్ల మొద్దు బావా, ...అని పదం పాడుతూ మోటబావి చుట్టూ పరుగెత్తి, చివరికి వెంకడి చేతుల్లో, ఏడుస్తూ చెంప లేసుకొని సంధి కొప్పుకొనేది. వెంకడూ, రంగీ, చెట్టా పట్టా లేసుకొని మోట బావి చుట్టూ గెంతు తుంటే నాంచారమ్మ తను పెద్ద మనిషయినప్పటి రోజుల్ని చూసు కొంటూ దీవించేది.

వెంక డెప్పుడూ రంగిని పేరుతో పిలు వక పొయ్యేవాడు 'ఏమే, నిన్నే,' అని పిలుస్తుంటే రంగికి తరగని కోపం ముంచు కొచ్చేది. చీపురు దిరగేసి కొట్ట బోయేది. వెంకడు పారిపోకుండా సహించటానికే సిద్ద మన్నట్లు నిలబడితే. ఏడ్చేది. పరు గెడితే మాత్రం ఓడిపోయి "తిండికొత్తా వుగా, అప్పుడు సెపుతా, నల్లరంగు బావ పని — " అనేది వెక్కిరిస్తూ.

వెంకడు నల్లగా. వుండలు తిరిగిన కండరాలతో ?మున్నాగా వుంటాడు. నల్లగా మెరుస్తున్న వాడి శరీరం, తెల్లని పండ్లు, వుంగరాల జుట్టు. గూడెంలో పడుచు కన్నె లకి వెంకడంటే తగని సిగ్గయ్యేది వాడు రొమ్ము విరుచుక తిరుగుతుంటే అదో రకంగా అన్పించేది అమ్మాయిలకు.

రంగి 'కిది' సూతారాము గిట్టదు. చెరువు దగ్గిర కన్నెలారంతా నీళ్ళ ముంచుకో పియ్యకుండా — నీ బొగ్గు బావ ఏ మాటా దోచెప్పు, బుగ్గ గిల్లుతావా? అంటూ గుచ్చి, గుచ్చి, ఆడుగుతుంటే రంగికి

enco PROCESS
COLOUR, HALFTONE LINE &
CINEMA SLIDES BLOCK MAKERS
4-4-242/1 Opp : BOMBAY LODGE
SULTAN BAZAR HYDERABAD — I

బాధగా వుండేది. కోపం కూడా వచ్చేది. ఆ కోపం నవ్వు పుట్టించేలా వుంటుంది. వాళ్ళు నవ్వుతుంటే సిగ్గిలిపోయే రంగితో "ఏం...రంగీ ముందుందే పండుగ దా పెట్టుకో..." అంటూ ఎగతాళి చేసేవారు.

అలా గడిచాయా రోజులు. వెంకడి కిప్పుడు ఇరవై ఏండ్ల వయస్సు. రంగి దోరపండిన దొండ పండులా వుంది. నునుపు దేరిన రంగి బుగ్గలు రోజా రంగుకి మారాయి. పైట సర్దుకోవటం, బజాలు చూసుకోవటం, తల వొంచుక నడవటం పూర్తిగా నేర్చుకుంది. నాంచారమ్మకి ఆరాట మెక్కువైంది. అయితేనేం,ఆరాటం తప్పని సరిగా అణుచుకోవాల్సి వచ్చింది. పక్షవాతంతో వున్న భర్త గుటుక్కు-మనటం తొందరగానే మెచ్చిపోయింది. 'చచ్చిన వాళ్ళతో పాటూ మనమూచస్తామా' అనుకొన్నా కులానికి భయపడింది.

ఓ నాడు—

రంగి సంధ్యవేళ పనంతా తీర్చుకొని తీరిగ్గా కూర్చుంది. నాంచారమ్మ కూలి గింజల కోసం పెదకాపు యింటికి చేరింది వెంకడప్పుడే చేరాడింటికి. వాణ్ణి చూసినా పలుకరించలేదు రంగి. పట్టనట్టు కూర్చుంది.

"ఏమే రంగీ నీకు తోడరాదుటే...?" ముల్లు కర్ర సూరులో కుచ్చుతూ అన్నాడు రంగికి చుర్రుమంది.

"యిదుగో ..ఎన్ని మార్లు సెప్పా లేంటి?"

"ఏమయిందే, నాకు తెలీకడుగుతున్నా పెండ్లానివి కాకపోతావా?"

"అయితే మాత్రం, యిప్పట్నుంచే సవారి చెయ్యాలని రాసుందేటి?"

"ఓ...యబ్బో...నీ తస్సగొయ్య.... మా పోర్సు మీదుందే యవ్వారం"

రంగి మాట్లాడలేదు. వెంకడామెకేసి ఓ సారి చూసి "తలదువ్వుకోలేదేంటే? రంగీ ఒవు నూనె రాసుకొని జడేసుకుంటే, నాకు సంబరంగా వుంటాదే?" ముసి ముసిగా నవ్వాడెంకడు.

"వుంటాదీ...పురిడి త్తే ఏవుంది మరి? అది సరేగాని, గూడెంలో అట్టా అనుకుంటారేటి?"

"ఎవర్నే—"

(మిగతా 19వ పేజీలో)



డా॥ రాజగోపాలాచార్యులు

ఎ.ఎం.పి. (రిజిష్టర్డు) వారి

# నవజీవన్

(బలవర్ధక సంజీవి)

అశ్వగంధ శతావరి. బ్రాహ్మి విదారి, ద్రాక్ష, రత్నపురుష, మిశ్రత్రయం, అర్జున, బబ్బుల, అమలక, శారిబ మొదలగు బలవర్ధకములగు అనేక విలువగల మూలికల సమ్మేళనముచే శాస్త్రీయముగా తయారుచేయబడి, ఇప్పటి కనేకులచే వాడబడింది. దీని అద్భుత గుణము వేనోళ్ళ ప్రకటింపబడుచున్నది. దీని సేవలవలన పకారణముచే చెడి పలుచబడిన వీర్యమునైన , వెంటనే గట్టిపరచి, మధ్యనపుంసకత్వము. స్వప్నస్ఖలనము, స్వప్నస్ఖలనము, శుక్లనష్టము, గుండెదడ, ఆయాసము, నిశ్శాకలు, నీరసముగా యుండుట, కాళ్లుచేతులు లాగుట, మంటలు, తిమ్మెర్లు, మలబద్ధకము, ఆకలి లేకపోవుట కడుపులోమంట, గుండెలోమంట, నిద్రపట్టకపోవుట, మొదలగు సమస్త వ్యాధులు అనతి కాలములో నివారించి అపరిమిత వీర్యవృద్ధి, నరములకు పటుత్వము, అధికబలము, సంభోగశక్తి ఉత్సాహాము ఆనందము, కలుగచేయువర ప్రసాదిని; స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు వయోభేదములేక అన్ని ఋతువులందును నిర్భయముగా వాడతగిన అత్యద్భుత ఓషధీరసాయన మిదియే, వేయేల ఒకసారి వాడిన మీరే దీని ప్రభావమును వెల్లడి చేయగలరు.

వెల పెద్దసీసా 1 కి రు 4-50 చిన్నసీసా 1 కి 2-50

రాజ్యలక్ష్మి ఫార్మిడెక్ట్సు,

మచిలీపట్నం.

# పతనమైన ప్రకృతి

(10వ పేజీ తరువాయి)

"నిన్నే, రొమ్ముడిసి నడిస్తే మొగసిరి ఎక్కువైద్దా, ఆ సుబ్బులు, లచ్చి, నన్ను ఎగసికం పట్టిచ్చి పరువు తీస్తుండారు."

"మద్దెన నీ వూ సెందుకే?"

"ఎందుకా, మొగుడి వైనందుకు."

వెంకడి కా మాటల్తో వళ్ళంతా ఆవిర్లు కమ్మింది. కండ్లల్లో వుద్రేకం వులికింది. ఎన్నడూ జరగని పనికి పడింది–ఆ వులికి పాటులో అనిర్వచనీయ తన్మయత్వం పొడసూపింది. సిగ్గిలిపోయింది. తల దావంతటదే వాలిపోయింది. పెద్దగా అరవ బోయింది. నోరు కదల్లేదు. విడిపించుకో జూసింది. అదీ చేతకాలేదు. వెంకడు పట్టు కొన్న బుజాలు కుంచించుక పోతున్నాయి.

"రంగీ...." చాలా సేపటికి మృదువుగా కదిలాయి వెంకడి పెదాలు.

"............"

మళ్ళీ పిలిచాడు పిల్లగాలిలా....వూగి పోయింది రంగిమనసు–"వూఁ ...వదులు" సిగ్గు–రంగి నోట్లోంచి జారింది.

"వొదుల్తా ఒక్క ముద్దు" చిన్నగా వెంకడు.

"తప్పు యిప్పుడొద్దు"

"మ రెప్పుడు?"

"తలంబ్రాలు పోసుకున్నాక" తలొంచు కొనే అంది రంగి.

"రంగీ"

"అ...బ్బ.... యింకొదులు అత్త కానా సేపయింది పొయ్యి"–

"యీ వొక్కటి సెప్పు కానాల్నుంచి అనుకుంటున్నా"

"రంగి తలెత్తి ఏమిటన్నట్లు చూసింది. కుంచించుకొనే కండ్లతో"

"నేనంటే నీకు 'యిది' వుందానే?"

–రంగికి సిగ్గేసింది. ఏదో చెప్పాలను కొంది. మాటలు దొరకలేదు. మళ్ళీ అడి గాడు వెంకడు. ఆ కంఠంలో జాలి, ఆశ తలూపింది రంగి–తలొంచుకొని.

వెంకడు నిట్టూర్చాడు. "రంగీ నువ్వు 'బొగ్గు బావ' అంటుంటే, నేను నల్లగా వుండానని 'యిది' లేదనుకొన్నాను నీకు. మరి 'యిది' వున్నోళ్లు అట్టా పిలుత్తారా" ఆ స్వరానికి రంగి బాధ పడింది.

."యిక పిలువన్లే...యికొదులు .... అబ్బా...."

వెంకడు రంగి బుజాలు చివరిసారిగా గట్టిగా నొక్కి యీల వేసుకుంటూ పాక లోకి చేరాడు. రంగి కదోలా వుంది. వెంకడి ముఖం సూడాలంటే సిగ్గయింది. యింకా మనసు తేరుకోలేదు.

"ఏమిటే పిల్లదానా అట్టా కునికిపాట్లు పడుతున్నావ్? వాడొచ్చిండు నీకృతోడు" అంది చెంగులోని జొన్నలు చేటలోపోస్తూ నాంచారమ్మ. రంగి యిహంలో కొచ్చి, దొంగలా పారిపోయింది.

రంగి కారాత్రి నిద్రపట్టలేదు. మనసు గాలిలో ఆడుకొంటుంది వళ్ళంతా సెగలు ఏదో ఆరాటం, వుత్తేజం ఏమో కావాలని పించే ఆలోచనలు.

నాంచారమ్మ గురక తీస్తుంది. వెనక పాకలోంచి ఎల్లపెయ్య మెడలోని గంట మ్రోగుతుంది. ఆ శబ్దం ఏకో అలికిడి చేసింది రంగిలో. నెమ్మదిగా లేచికూర్చుంది. నాంచారమ్మ కేసి ఓసారి చూసి, అంత కంటె నెమ్మదిగా అడుగు లేసుకుంటూ తడిక తీసుకొని పాకలోకి పోయింది.

వెంకడు మాంచి నిద్రలో వున్నాడు.

---


SUMMONS FOR DISPOSAL OF SUIT
IN THE COURT OF THE CHIEF JUDGE, CITY SMALL-CAUSES COURT AT HYDERABAD

S. C. Suit No. 78 of 1968

Between :

D. Kamalavathy ... ... ... ... Plaintiff
and
Sree Nilayam Pictures Private Ltd., Hyd. ... Defendant

To

The Managing, Director,
Sree Nilayam Pictures Private Ltd.,
No. 6-3-883/6, Punjagutta, Hyderabad.

Whereas the Plaintiff has instituted a suit against you for recovery of Rs. 1041.75 you are hereby summoned to appear in this court in penson or by as Pleader duly Instructed and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some other person able to answer all such questions on the 15th day of April, 1968 at 11-00 O' clock in the forenoon to answer the claim.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

BY ORDER OF COURT
G. VENKATSWAMI,
B.com., L.L.B.,
Advocate
for the Plaintiff

Hyderabad-A.P.
D/- 28-3-1968

వెన్నెలకు వాడి ముఖం. దిన్నె పండులా మెరుస్తుంది. అడుగుల్లో అడుగుల్తో మంచ దగ్గరకు వచ్చింది. కాని తీరా పిలువాలను కుంటే నోరు మూసుక పోయింది. తదే కంగా కాసేపు చూసింది. నవ్వుకుంది తన కొచ్చిన ఆలోచనకి పాకలోకి పోయి కట్టే సిన దూడనిప్పి. అవి పరిగెత్తుతుంటే "బావా" అంది. ఆమె స్వరం ఆమెకే వింతగా తోచింది.

వెంకడు రంగిని చూచి తెల్లబోయాడు. సమయం కోసం–ఆకాశంకేసి తలెత్తాడు. చాలా సేపటివరకు వానికి మాటలు దొరక లేదు. విరుత్తరతతో రంగి కేసి చూస్తు న్నాడు.

"ఏంది బావా...అలో సూతావ్ మరే ఎల్లదూడ తెంపుకుంటే అలికిడికి వచ్చాను" నసగుతూ చెప్పింది.

"నన్ను లేపితే పోలే, నువ్వెందు కొచ్చినవ్"

–రంగి మాట్లాడలేదు. మౌనంగా తలొంచుకుంది. వెంకడు దూడని కట్టేసి, అక్కడే నిల్చొని చూస్తున్న రంగి కేసి కోపంగా చూస్తూ "యిక పో...అమ్మ చూసిందాంటే యిద్దర్నీ తగలేత్తది. అసలే గూడెం" గుస గుసలు మారింది.

"ఊఁ..." అన్నది రంగి. అంతకన్న ఏమనాలో తోచలేదు.

"ఊఁ...ఏఁది నీ మొహం. కిన్నె దానివి, సూసినోళ్ళు ఏఁవను కొంటారు."

"ఏమను కొంటారు?" అప్రయత్నం గానే అంది–జవాబు తోచి–వళ్ళు 'జల్లు' మంది. విరగ పూసిన భావాలు జల జలా రాలాయి.

"తెగబడినోళ్ళు అంటారు" వెంకడు మంచం దుప్పటి దులిపి కప్పుకొని వొరిగి పోతూ–నువ్వు పోవే–నాకు నిద్ర పట్టదు అన్నాడు.

రంగి మనసులోనే విరుత్సాహంగా నిట్టూర్చి వెళ్ళిపోయింది.

వెంకడు వీలు దొరికి నప్పుడల్లా మరీ 'యిది' గా వుంటే వీలు చేసుకొనైనా రోజు కే కొంచెం సేపన్నా రంగితో మాట్లాడేవాడు. అలా కుదరనిరోజు రంగికి నిద్ర పట్టేది కాదు. నాంచారమ్మ దీన్ని కనిపెట్టి. కంగారెత్తి పోయింది–మరి మూన్నెళ్ళాగాలంటే మనసు వొప్పుకో లేదు. అయినా శాస్త్రిల వారు లగ్నాలు యిప్పుడు లేవు అనటంతో వొప్పుకుంది.

వెంకడు పాలేరు. తనానికి పది రోజులు నాగా పెట్టాడు. నాంచారమ్మ మొగోడై పోయింది. వెంకడు, రంగి, పోటీలతో పెండ్లి పనులు చేసికుంటున్నారు. ముంత నాంచారమ్మ–పెండ్లికి చేసేహడావుడి చూసి వూరంతా అబ్బుర పడింది.

నాత్రోజులుంది పెళ్ళి–వెంకడు పెద కాపుని బండి అడుక్కొని వడ్లు మిల్లుకు తీసుకపోయాడు. అ వూళ్ళో మిల్లు లేదు. మరో వూళ్ళోకి పోవాలి–నాంచారమ్మ

## వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ ప్రి। డిస్ట్రిక్టు మున్నసబు కోర్టులో

O. S 327/65 E P 613/67

డిక్రీ హోల్డరు వాది } మర్ల సత్యనారాయణ మూర్తి

and

ప్రతివాది Jdr } పెద్దిరెడ్డి జగన్నాధం.

యీ నెంబరు ప్రతి వాది తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలాసిరాస్తి రాస్తి పై కోర్టు వారి ఎదుట ది. 16–4–1968 తేదీ ఉదయం 10 గంటలలగా యిటు యిస్తి హారు షరుతులకులో బర్చి వేలము వేలయబడును. వలయవారువచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు

Item No. 1

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా కాకినాడి సబురిజిష్ట్రారులో జేర్చి శాల గ్రామం తాల్కూ ప్రతివాది తాల్కూ రివిజన్ సర్వే నెం. 308/2 రు పూరా య2–40ట్లు జిరాయితీ పల్లం భూమిన్నీ యిందలి నానా విధ ఫలవృక్షములు.

0–90 హెక్టార్సు

వాది కిమ్మత్తు రు 1500/–లు అమీనా కిమ్మత్తు రు 2880/–లు

Item No 2

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకా ద్రాక్షారామ సబు రిజిష్ట్రారులో చేర్చి కాజులూరు గ్రామంతాల్కూ సర్వే నెంబరు 475/1 పూరా యె 18–87 లో మద్య 0–50 (0 20 హెక్టార్సు) భూమికి హద్దులు.

తూర్పు–పెద్దిరెడ్డి స్వామి యీ చంద్రరావు గార్ల భూమి
పడమర–బొగ్గవరపు సూర్య నారాయణ గారి భూమి
వుత్తరం–పెద్దిరెడ్డి స్వామి యీ చంద్రరావు గార్ల భూమి
దక్షిణం–వెలుగుబంట్ల శ్రీరాములు తాల్కూ జిరాయితీ

సదరు హద్దులు మద్యస్త యియ్యి 0–50 ట్లు (0.20 హె) పల్లం భూమి యిందలి నానా విధ ఫల వృక్షములు సహా.

వాది కిమ్మత్తు రు 250–00 అమీనా కిమ్మత్తు రు 1000–00

కాకినాడ 22–3–68 }

రామరాజు కృష్ణారావు
డిక్రీ హోల్డరు అడ్వకేటు
కాకినాడ

కంసాలి దగ్గరకి పోయింది. రంగి ఆనాడు యిల్లలుక్కోవటం, తలంటుకోవటం. పని తొందరగా తెమలక చెరువు కాలస్యమైంది పశువులన్నీ యిండ్లకు చేరుతున్నాయి. మసక మసకగా చీకటి అలుము కుంటుంది. గబగబా పరిగెత్తింది. నీళ్ళు పీడపోసుకో కుండానే బుజాని కెత్తుకొని–యింటి దారికి మళ్ళింది.

"రంగీ...తొలగవే" విన్పించిన కేకకు వెనుదిరిగి చూసింది. కోడె దూడ వొకటి పరుగెత్తుకొస్తుంటే తప్పించుకొనే రంగికి కాలు వణికి కడవ పట్టుతప్పింది. వళ్ళంతా తడిసి ముద్దయింది. వెంకటేశం నవ్వు కుంటూ వస్తూ ఏమే రంగీ వెంకడు మతిలో కొచ్చిండా? కేకవేసినా చూడలేదు.

రంగికి అరికాలు మంట నెత్తి కెక్కింది కోడెను గెదిమింది కాక, పైగా ఎగసికం సేత్తున్నావా? అంది కోపంగా.

"ఓ యబ్బో...నీ మీదకు నేను గెదిమానా? కావాలంటే మాసిన కుండొకటి యిత్తాలే ఏడ్వకు"

ఓడికోస మిత్తావు. నువ్వు సెయ్యబట్టే కుండ పగిలింది"

"ఓ సోసి ...బెదిరిత్తుండావే బెదిరితే యిత్తాననుకొన్నావా?"

"కుండియ్య కుంటే వొదుల్తానేంటి?"

"వెంకటేశం రంగికేసి ఓ సారి తీక్ష ణంగా చూసి ముందుకు నడిచాడు. రంగి అనుసరించింది. బెలక పెట్టు దూరంలో కొసయిల్లు వెంకటేశానిది.

కాకులరుస్తున్నాయి పొద్దు పూర్తిగా పోయింది. చీకటి హంసలా నడుచుకుంటూ వస్తోంది. చెరువు మీద చీకటి, వెలుగులు కథలు చెప్పుకుంటున్నాయి.

"తొందరగా తే..."గుమ్మాన్ని పట్టుకొని గదమాయించింది.

వెంకాటేశం–అకస్మాత్తుగా వెను దిరిగాడు. అనుకోని సంఘటనకి రంగి తెల్లబోయింది. జరిగేది వూహకొచ్చి విహ్వలైంది. వున్న బలాన్ని క్రోడీకరించుకోంది. ఆ క్షణాన విల విల లాడింది. అరవాలనుకోలేదు. అసలు నోరు కదల కుండా వుంది. పెదాలతో, పండ్లతో, నోటికి కట్టిన గుడ్డను తప్పించుకోలేక పోయింది. అదిమి పట్టిన చేతులు కాడల్లా మారిపోపాయి.

వెంకటేశం బలవంతాన వుద్రేకంలో తన పని చేసుకొపొతుంటే కండ్లల్లోకి నీళ్ళొచ్చి చెవులమిదికి కారటం వెంకటేశం కన్పించలేదు, చీకటి తనలో దాచుకుందో వెంకటేశం కండ్లకి మసకలు క్రమ్మాయో ...ఏమో చేప్పటం దుర్లభం–

ఎగసిపడే శ్వాసతో, గోలచేస్తే నీకే మోసమన్నట్లు మూడు ముక్కల్లో చెప్పి–సందులోకి పొయ్యాడు. రంగి చీకట్లో నిల్చుంది వాడిచ్చిన కుండని అందుకొని–గడుగుకేసి కొట్టి పరిగెత్తుకొచ్చింది.

నాంచారమ్మ–తడసి వస్తున్న రంగిని చూసి "ఎలాపగిలింది" అని, అంతలోనే "ఏడుత్తున్నావా? పోతే పోయిందిలే" అన్నది, రంగికి ఏడుపు మరీ ఎక్కువైంది ఆటదార్పుతో. మాట్లాడకుండా పాకకేసి పరుగెత్తింది, నాంచారమ్మ కోడలు సున్నితత్వానికి మురిసిపోయింది.

రంగి కా రాత్రి అన్నం సహించలేదు. వెంకడు బ్రతిమ లాడినా తినలేదు. తనూ తిననని మంకు పట్టటంలో–వాడు కలిపి అందించిన ముద్ద నోట్లో పెట్టుకొని–మచం మీదికి చేరింది.

మధ్యరాత్రయినా రంగికి నిద్రపట్టటం లేదు, గుండెల్లో మంట, వళ్ళంతా ముళ్ళ మీదవుంది. ఆలోచనలు...ఏడుపు.... మిళితమై తల వేడెక్కింది. అర్థంకాని–అంతంలేని ఆలోచనలు–అత్తకు చెప్పాలో వద్దో, కూడా తెలియలేదు. అత్త సులేపింది. మీదపడి ఏడ్వటం ఆరంభించింది నాంచారమ్మకి అయోమయమైంది.

"ఏమిటే. పిల్లదానా, పోతే పోయిం దన్నాగా, మళ్ళీ"...

"మరే...అత్తా .... చెరువునుంచి వత్తుంటే ...టే...."

అబ్బ...టే...టే...సరిగా చెప్పరాద టే ..."నాంచారమ్మ.

"వెంకటేశం కోడెదూడెను వుసి కోలి పిండు, కుండపట్టు తప్పి పగిలింది."

"అయితే మాల్లే...పడుకో"

"అదికాదత్తా, వాడు యింటికి పిల్చుక పోయిండు"

"ఎవుడు, వాడా, ఎందుకూ–" నిద్ర


## శుభవార్త

డాక్టర్లకు సాధ్యము కానివి, వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్టు, బొల్లి కేన్సర్, క్షయ, పిచ్చి నపుంసకత్వము సంతానము లేనివారు కూడా శ్రీయోగి గారి చికిత్స వలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసిన వారికి కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్స వల్ల దేహములో వున్న వ్యాధులు తొలిగిపోవుటయేగాక నూతనయవ్వనము కలుగును వివరము కోరువారు పోస్టుఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు :
యోగాశ్రమము
పోస్టు: పెదవాల్తేరు
విశాఖ పట్నము–3



## తెల్ల వెంట్రుకల నివారణ

మా గురించి మేము పొగడు కోవడం మాకు గిట్టదు. మా కేశరంజన్ పరిమళ అయుర్వేద తైలం వాడినయడల తెల్ల వెంట్రుకలు నల్లబడగలవు. తిరిగి తెల్ల వెంట్రుకలు రావు. మనోశక్తిని, కంటి చూపును పెంచును. వాడినవారు వేలాది ప్రజలు బాగుపడినారు. నమ్మకం కుదరనిచో డబ్బు వాపసు యివ్వబడును.

Bengal Aurved Bhavan
P. O. Katrisari (Gaya)

మత్తొదిలింది నాంచారమ్మకు.

"కుండ యిత్తానని"—

"మరి, యియ్యలేదుగా; నేనడుగుతాలే"—

"వుహూ—మరే ...వాడే నా పయిట గుంజిండు—"

"ఆఁ!" త్రుళ్ళిపడింది. "ఓసే నీ బండబడ ఒరే ఎంకా" నాంచారమ్మ వెంకడ్ని లేపింది. రంగికి ఆలోచనలాగిపొయ్యాయి. పర్యవసానం—ఆలోచనల కతీతంగా వుంది.

కాసేపటికి వెంకడు రంగి దగ్గరకొచ్చి—మెడ వెనక్కు విరచి "నిజమేనానే?" అన్నాడు—అస్వరంలో కోపం తలూపింది రంగి.

వెంకడికి రక్తం వుప్పొంగింది. పండ్లు కొరికాడు. ముఖం మీదకు ఆవిర్లొచ్చాయి. ఓ క్షణం రంగికేసి తీక్షణంగా చూసి—వెనక్కి నెట్టి, సూరుకు దోపిన బరిసె తీసికొని చీకట్లోకి పరిగెత్తాడు. కొడుకలా పరిగెత్తటంతో వణికి పోయిన నాంచారమ్మ తనూ అనుసరించింది.

వెంకటేశం గుడిస కద్దం కట్టిన తడిక విరిగింది. వెంకడ్ని బరిసెనూ చూసిన వెంకటేశం—భయపడ్డాడు. గొంతు ఎండి పోయింది.

"నిజమేనారా, ఒరే నిజం చెప్పు—చస్తావ్" ఆ మాటల్లో బరిసెను మించిన వాడి తపం కన్పించింది వెంకటేశానికి.

"పెదవి కదపబోయాడు. వెంకటేశం వెంకడి చేతిలోని బరిసె దూసుకపోయింది. గుమ్మంలో వున్న నాంచారమ్మ వణికి పోయింది." ఎదవ నాయాల—యిన్నాళ్ళ నుంచి కాపాడుకున్న దాన్ని—ఒక్క గడియలోనె కాజేసేప్పురా" చచ్చిన జీవాన్ని మళ్ళీ పొడిచాడు.

బయటికొచ్చి, వణికి పోతున్న తల్లి చేయిపట్టుకోని మౌనంగా నడిచాడు.

"రంగీ..." మంచమీదలేని రంగిని పిలిచాడు వెంకడు. పలుకలేదు రంగి. మళ్ళీ పిలిచాడు. మౌనం పలికింది. వెంకడు తల్లికేసి ప్రశ్నార్థకంగా చూసి గట్టిగా కేక లేశాడు. ప్రతిధ్వనించింది. వెంకడిలో కంపర మెత్తసాగింది. నాంచారమ్మ దిగాలుతో కొడుకేసి చూడటం మినహా మరేమి అనలేదు

ఆరిపోయిన దీపాన్ని వెలిగించుకొని దొడ్డి, పెరడు గాలించి గాబరా ఎత్తి పోయాడు వెంకడు, ఏమనుకున్నాడో... బావిలోకి చూశాడు. దీపం క్రిందపడి ముక్కలయింది.

ఓక్షణం మ్రాన్పడిన వెంకడు కెవ్వున కేకేసి నేలకు కరుచక పోయాడు.

విన్పించిన కేకకు నాంచారమ్మ వులికి పడి పరిగెత్తుకొచ్చింది. పడి పోయిన వెంకడి పలుకరించినది ఆగి పోతున్న గుండెను అదిమిపట్టుకుంటు వీపు చరిచింది.

వెంకడి వెర్రిచూపులు.... కొత్తగా వున్నాయి.

అనుమానంగా తనూ చూసింది బావిలోకి—వులిక్కిపడింది.

"రంగీ...రంగీ..." వెనుక కేకలేస్తూ—చీకట్లోకి పరుగెత్తాడు—వెంకడు

యింత వరకు మనుష్యుల్లో కలువలేదు పిచ్చివెంకడు! నాంచారమ్మ ఆలోచనల్లోంచి ఆగి వింది ఎవరో పిలుస్తూన్నారు.

"ఏమైంది" ఏడ్పు తుడుచుకుంటూ గోవింద రామయ్య నడిగింది.

పక్కవాటా మనిషి గోవింద రామయ్య గాబరా పడుతూ "వెంకడు బావిలో పడ్డాడు. అన్నాడు.

ఏబావిలో పడ్డాడు?" అన్నాడు

"రంగి పడ్డ బావిలోకే—"

నాంచారమ్మ మరిలేదు—మౌనంగా పోయింది మరోలోకానికి—

బంధం తెచుకున్న ఆవు. దూడకోసం అరుస్తూంది. ★

---

## ప్రకటన

ఆలూరు డి॥ మున్సబ్ కోర్టు లో.

E. P. 28/67 Os 100/64

వాది॥ వెంకటరామ రెడ్డి

Vs.

ప్రతివాదులు గూలాబి. వగైరాలు

వాది: తనయొక్క ఆయక పత్రం డిక్రి మొత్తం రాబట్టు కొనుటకు గాను క్రింద కనుపరచిన షెడ్యూలు దాఖాలా ఆస్తులను యాలం వేయను అమలు జరిపి యున్నారు. సదరుయాలం వచ్చి 15-4-68 తేదీలు కొర్టువారు పై కొర్టు ఆవరణలో యాలం వేయుదురు కొనుగోలుదారు యాలంలో సవాలు చేయవచ్చును. యాలంకు సంబం ధించిన యావత్తూ విషయములు కావలసిన వారు డిక్రి హోల్డరు వకీలుగారి ఆఫీసు నుండి తెలుసుకోవచ్చును.

– షెడ్యూలు –

కర్నూలు రి॥ డి॥ ఆలూరు స॥రి॥కి॥ హత్తి బెళగల్లు గ్రామముకు చెందిన భూమి వివరం

Kind Village, S. No.
Sirkardry. Hathiblagal 1495. C.
A. C. Taram. D.Hs Value,
4.83. 4.40. Rs. 50)/-
Upset Price.
Rs, 800/-

కర్నూలు రి॥ డి॥ ఆలూరు స॥రి॥ అరికీర గ్రామమునకు జెందిన భూమి వివరం.

Kind, Village, S. No.
Sirkar Dry. Arikera 170 పైకి.

A.C. Tarm. DHs Valu. upset Price
4-00 2-4-0 Rs.400/- Rs. 1200/-

Boundries: S. No. 170 Paike:- East:- Polimera. West:- Land of Sivarudrappa. North.- Land of Uravakonda Maldappa. South:- Land of Alur. Vadde Sanjappa.

కర్నూలు రి॥డి॥ ఆలూరు స॥రి॥డి॥ ఆలూరు గ్రామమునకు జెందిన ఇల్లు వివరం.

House situated inthe Village of Alur in 3rd Ward, bearing Door No 737 Asst. No. 703 with the following boundries:-

East: Thirupathayya's house
West:- House of Bandi Bhumappa.
North:- Rastha. South:- Nese Lakshmaiah floor mill and house.

House faceing North.
4 Saralu, 5 AnKanalu.

D H Valu. Upset Price
Rs. 300/- Rs. 700/-

G. SREENIVASA RAO
Advocate for Decree holder.